ఈ-పేపర్ తెలుగు డైలీ 8PM

ఇయ్యాలి NEWS Local 2 GlobaL


https://epaper.eyyaltynews.in/

మంగళవారం, జూన్ 23, 2026

# నగరంలో ఆసక్తికర ఘటన.. భర్త అఫైర్ బ్రేక్ అవ్వాలని ఆలయంలో పూజలు

### చేతబడి అనుకుని జనం ఉరుకులు పరుగులు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 23:** మన హైదరాబాద్ సిటీల రోజుకో వింత ముచ్చట వెలుగులోకి వస్తోంది. తన మొగుడు దారితప్పి వేరే దానితో పెట్టుకున్న ఇల్లీగల్ అఫైర్ ఖతమైపోవాలని, వాడు మళ్లా తన దగ్గరికే రావాలని ఒక భార్య గుడి లోపల చేసిన వింత పూజలు ఇప్పుడు బస్తీలల్ల హాట్ టాపిక్‌గా మారాయి. ఈ విచిత్రమైన కథ హైదరాబాద్‌లోని సూర్యగిరి ఎల్లమ్మ గుడిలో జరిగింది. ఎల్లమ్మ గుడికి వచ్చిన ఒక ఆమె.. ఎవ్వరూ చూడకుండా ఒక మూలకు వింత పూజలు చేయడం మొదలుపెట్టింది. తన మొగుడికి, ఆ రెండో దానికి ఉన్న లొల్లి శాశ్వతంగా తెగిపోవాలని గట్టిగ మొక్కుకుంది. దీనికోసం ఆమె తన మొగుడి ఫోటో, ఆ రెండో ఆమె ఫోటోలతో పాటు ఒక తాడు, పసుపు, కుంకుమ, పూజ సామాన్లు పెట్టి ఏవేవో మంత్రాలు చదువుతూ వింతగా పూజలు చేసింది. మామూలుగా అమ్మవారి గుళ్లకు వచ్చి ఇట్లాంటి పూజలు ఎవ్వరూ చేయరు. దీంతోటి గుడికి వచ్చిన మిగిలిన భక్తులు ఆ సీన్ చూసి..




"అయ్యో అవ్వా! ఇదేదో చేతబడి, క్షుద్రపూజలు జరుగుతున్నాయి" అని గిలగిలా కొట్టుకుంటూ భయపడ్డారు. భక్తులు లబోదిబోమనడంతో గుడి సిబ్బంది ఉరుక్కుంటూ వచ్చి, ఆ పనులు చేస్తున్న ఆమెను గట్టిగ మందలించి అక్కడికెళ్లి వెళ్లగొట్టారు. ప్రస్తుతం ఈ పూజలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో పెట్టడంతో అది కాస్తా తెగ వైరల్ అవుతోంది. జనాలైతే "మొగుడి పంచాయితీ తెంపడానికి గుడిని కూడా వదలట్లేదు కదా!" అని ముక్కున వేలేసుకుంటున్నారు




పేరు పెట్టండి.. రూ.లక్ష గెలవండి: తెలంగాణ సర్కార్ బంపర్ ఆఫర్ 2



సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయం.. కేటీఆర్ 2



అసెంబ్లీలో స్టాలిన్ మ్యానరిజమ్‌ను అనుకరించిన సీఎం విజయ్.. సభ నుంచి డీఎంకే వాకౌట్ 2




ఏనుగు పేడతో స్పెషల్ కాఫీ...కప్పు రూ. 4,700లే నంట..! 3

# అంబర్‌పేటల అంతా ఉల్టా పుల్టా..

- రాత్రి పూట చీకటి రాజ్యం.. పట్టపగలు కరెంట్ దండగ..!
- ఎనబై శాతానికి పైగా వెలగని స్ట్రీట్ లైట్లు..
- చీకట్ల సావులకు టెంట్ల లైట్లే దిక్కు..
- పగలైతే సూర్యునికి పోటీగా వెలుగుతున్న స్ట్రీట్ లైట్లు..!
- బిల్లుల పైసలు వస్తలేవు.. మెటీరియల్ తెస్తలేము..అంటున్న కాంట్రాక్టర్లు
- ఆన్‌లైన్ల కంప్లైంట్ ఇస్తే రెండు రోజులకే సాల్వ్ అంటూ మాయ..
- పాలకులు, అధికారుల తీరుపై జనం ఫైర్..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 23:** మన హైదరాబాద్ సిటీల అంబర్‌పేట నియోజకవర్గంల గిప్పుడు కొత్త వింత నడుస్తాంది. ఇక్కడి కథ అంతా ఉల్టా-పుల్టా అయిపోయింది. రాత్రయితే గింత వెలుతురుండదు.. అదే పట్టపగలైతే మాత్రం స్ట్రీట్ లైట్లు సూర్యునికి పోటీగా వెలుగుతుంటయ్! ..ఒకటి కాదు, రెండు కాదు.. గత కొన్ని నెలల నుంచి ఇదే దుస్థితి నడుస్తోంది. నియోజకవర్గం మొత్తం స్ట్రీట్ లైట్లు, హైమాస్ట్ లైట్లు అన్నీ కలిపి 18 వేలకు పైనే ఉన్నయ్ కానీ, అందుల 80 శాతానికి పైగా లైట్లు రాత్రి పూట అస్సలు వెలుగుతలేవు. పోనీ మిగిలిన ఆ 20 శాతం లైట్లన్నా రాత్రి పూట జనాలకు దారి చూపిస్తున్నయా అంటే.. అబ్బే! అవి పగటిపూట సూర్యుడు నెత్తిమీద ఉన్నప్పుడు తగలబడుతుంటయ్. గిదెక్కడి చోద్యమయ్యా అంటూ జనం ముక్కున వేలేసుకుంటుండ్రు.



అంబర్ పేట ఫ్లైవోర్ పై పట్టపగలే వెలుగుతున్న హైమాస్ట్ లైట్

### రాత్రి పూట బొందలగడ్డ కాడ 'టెంట్ హౌజ్' పంచాయితీ!

రాత్రయిందంటే చాలు.. అంబర్‌పేట నడిరోడ్డు మీద నడువాలన్నా, బండి నడపాలన్నా గుండె చేతిల పట్టుకోవాల్సిందే. ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ డివైడర్ ఉందో తెల్వక రాత్రి పూట యాక్సిడెంట్లు అయి జనం కాళ్లు, చేతులు విరగ్గొట్టుకుంటుండ్రు. మొన్నటికి మొన్న బాగ్ అంబర్ పేట డివిజనన్ లో రాత్రి పూట ఓ పెద్ద మనిషి చనిపోతే బొందలగడ్డ కాడికి పోయిండ్రు. అక్కడ కనీసం వెలుతురు లేకపోయేసరికి, టెంట్ హౌజ్ నుంచి లైట్లు తెచ్చి మరీ సావు కార్యక్రమం చేయాల్సి వచ్చింది. రాజధాని నడిబొడ్డున ఉన్న ఒక నియోజకవర్గంలో లైట్లు లేక టెంట్ హౌజ్ దీపాలు నమ్ముకోవడమంటే.. అధికారుల పనితనం ఏ పాటిదో అర్థమైతాంది.

### అవగాహన లేని ఆఫీసర్లు.. బిల్లులు రాలేదనే కాంట్రాక్టర్లు!

ఈ నిర్లక్ష్యానికి అసలు కారణం ఏందంటే.. మొన్నటిదాకా ఈ పనులను జీహెచ్‌ఎంసీ స్ట్రీట్ లైట్ల విభాగం చూసేది. కానీ, ఇప్పుడు ఆ పనులను తెచ్చి సివిల్ కరెంట్ విభాగానికి అప్పజెప్పిండ్రు. కొత్తగా వచ్చిన కరెంట్ ఆఫీసర్లకేమో టైమర్లు ఎట్లా పెట్టాలో, లైట్లు ఎప్పుడు బంద్ చేయాలో అస్సలు అవగాహన లేదు. అందుకే రాత్రి బంద్ చేసి, పగలు వెలిగిస్తుండ్రు కావచ్చు! ఎవరికి చెప్పాలో, ఎవరిని అడగాలో తెల్వక జనం పిచ్చోళ్లవుతుండ్రు. ఇక కాంట్రాక్టర్లని అడిగితే.. "మాకు రావాల్సిన బిల్లుల పైసలు వస్తలేవు.. మేం మెటీరియల్ తెస్తలేము" అని ముఖం మీదే తెగేసి చెబుతుండ్రు. అధికారుల మధ్యల జవాబుదారీ తనం అనేది అస్సలు కనిపిస్తలేదు.






గోల్నాక శంకర్ నగర్‌లో మిట్టమధ్యాహ్నం జిగేల్ మంటున్న స్ట్రీట్ లైట్

### ఆన్‌లైన్ల అంతా మాయే..'సాల్వ్' అంట!

గిదో పెద్ద విచిత్రం! రోడ్ల మీద లైట్లు వెలగట్లేదని జనం ఆన్ లైన్ల జీహెచ్‌ఎంసీ యాప్ లో కంప్లైంట్ పెడితే.. కరెక్ట్‌గా రెండు రోజులకే ఫోన్‌కి మెసేజ్ వస్తాంది.. "మీ కంప్లైంట్ పరిష్కరించబడింది" అని! తీరా రోడ్డు మీదకెళ్లి చూస్తే అక్కడ కనీసం మినుకు మినుకుమనే దీపం కూడా ఉండదు. పగలు వెలిగే లైట్లను చూసి కంప్లైంట్ సాల్వ్ అయిందనుకుంటున్నారేమో ఆ ఆఫీసర్లు! గిదెక్కడి ఆన్ లైన్ మోసమంటూ జనం నవ్వుకుంటుండ్రు.

### పాలకులారా.. అధికారులారా.. ఇకనైనా నిద్ర లేవండి!


రాత్రి పూట చీకట్లు, పగటి పూట కరెంట్ దండగ చూసి జనం విసిగిపోయిండ్రు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు కాంట్రాక్టర్ల పంచాయితీ తెంపి, అంబర్‌పేట రోడ్ల మీద రాత్రి పూట లైట్లు వెలిగేలా.. పగలు బంద్ అయ్యేలా చూడాలని జనం మొత్తుకుంటుండ్రు. లేకపోతే వచ్చే ఎన్నికల దాకా ఆగకుండా ఇప్పుడే నిలదీస్తామని హెచ్చరిస్తుండ్రు.


# అంబర్‌పేటలో ఇండ్ల దొంగ అరెస్ట్...

### గట్టిగ దొరికిన ఊబర్ రైడర్.. మస్తు సొత్తు స్వాధీనం!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 23:** రాత్రిపూట ఇండ్ల తాళాలు పగలగొట్టి దొంగతనాలకు పాల్పడుతున్న ఒక కిలాడీ దొంగను అంబర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. వాని దగ్గరికెళ్లి అంబర్‌పేట్, బాలానగర్ పోలీస్ స్టేషన్ల పరిధికి సంబంధించి భారీగా చోరీ సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ టి.కిరణ్ కుమార్ చెప్పిన ముచ్చట ఇట్ల ఉంది. పార్సిగుట్ట లో ఉండే మల్యాల బాలయ్య కొడుకు శ్రీనివాస్ (40) ఊబర్ రైడర్ గా పని చేస్తాడు.. అసలు కథేందంటే.. ఈ నెల 17న అంబర్‌పేట కమలా నగర్‌లో ఉండే మహమ్మద్ జావేద్ అనే ఆయన ఇంట్ల తాళం పగలగొట్టి ఎవరో దొంగలు పడ్డారని పోలీసులకు కంప్లైంట్ ఇచ్చిండు. నగదు, బంగారం, సౌదీ రియాల్స్, ఎల్‌ఈడీ టీవీ ఎత్తుక పోయినట్టు చెప్పిండు. రంగంలోకి దిగిన అంబర్‌పేట్ క్రైమ్ టీం పోలీసులు.. టెక్నాలజీ సాయంతోటి ఇయ్యాల దొంగను పట్టుకుని స్టోరీ విచారిస్తే.. అంబర్‌పేట చోరీతో పాటు బాలానగర్ పీఎస్ పరిధిలో కూడా ఇంకో దొంగతనం కూడా నేనే చేశానని ఒప్పుకున్నాడు.. అతని వద్ద బంగారు ఆభరణాలు, 4 సౌదీ రియాల్ నోట్లు, రోలెక్స్, రాడో, టైమెక్స్ లాంటి 5 బ్రాండెడ్ వాచీలు, ఒక పోకో మొబైల్, పవర్ బ్యాంక్, హెడ్‌ఫోన్, ఎల్‌ఈడీ స్మార్ట్ టీవీ, బూడిద రంగు సూట్‌కేస్, దొంగతనానికి వాడిన ఇనుప రాడ్‌తో పాటు ఒక నల్లటి పల్సర్ బైక్ స్వాధీనం చేసుకుని జైలుకు పంపించారు..అడిషనల్ డీసీపీ జె. నరసయ్య, ఏసీపీ జి. జగన్ పర్యవేక్షణలో.. అంబర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ టి. కిరణ్ కుమార్, డీఐ మహ్మద్ హాఫీజుద్దీన్, క్రైమ్ టీం మస్తు చాకచక్యంగా ఈ కేసును ఛేదించినందుకు సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షిత కృష్ణ మూర్తి మేడం గుడ్ జాబ్ అంటూ వారిని అప్రిషేట్ చేశారు.







# యూనిఫాంపై మక్కువతో డ్యూటీ.. కాచిగూడ ట్రాఫిక్ హోం గార్డులకు ఆఫీసర్ల ఘన వీడ్కోలు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 23:** ఖాకీ చొక్కా మీద ఉన్న ఇష్టంతో.. ఉన్నదాంట్లోనే సాఫ్ట్‌గా డ్యూటీ చేస్తూ జనాల మెప్పు పొందిన ఇద్దరు హోం గార్డులు ఇప్పుడు తెలంగాణ హోం గార్డ్స్ మెయిన్ ఆఫీస్ కు బదిలీ అయ్యారు. ఈ ముచ్చట ఎక్కడిదంటే.. హైదరాబాద్ ట్రాఫిక్ కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో జరిగింది. కాచిగూడ ట్రాఫిక్ పీఎస్‌లో గత తొమ్మిదేండ్ల సంధి జీపు డ్రైవర్లుగా, సిబ్బందిగా నమ్మకంగా పనిచేస్తున్న ఎం. ప్రసాద్ , ఏక స్వామి లకు బదిలీ అయింది. ఇన్నాళ్లు కలిసి పనిచేసిన సిబ్బంది విడిపోతుంటే కాచిగూడ ఇన్‌స్పెక్టర్ వీర కౌశిక్ , ఎస్‌ఐలు, మిగిలిన స్టాఫ్ అంతా కలిసి వాళ్లకు గ్రాండ్‌గా సెండాఫ్ ఇచ్చారు. మనుషుల మధ్య ఉండే ప్రేమాభిమానాలకు ఈ సంఘటన అద్దం పట్టింది. స్టేషన్ లీడర్ కౌశిక్ ఆధ్వర్యంలో ఇద్దరు హోం గార్డులను పూలదండలతో ముంచెత్తి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



"డ్యూటీ ఏదైనా.. బాధ్యతగా చేసిండ్రు. కొత్తగా పోయే కాడ కూడా మన కర్తవ్యాన్ని గట్టిగ నిర్వర్తించి డిపార్ట్‌మెంట్‌కు ఇంకా మంచి పేరు తేవాలె" అని ఆఫీసర్లు వాళ్లను దీవించారు.

ఇన్నాళ్లు ఒక్కతాన ఉండి, ఇప్పుడు మనసంతా కాస్త బాధగా ఉన్నా.. ఆఫీసర్లు ఈ అభిమానం చూస్తుంటే మస్తు సంతోషంగా ఉందని బదిలీ అయిన హోం గార్డ్ ఆఫీసర్లు భావోద్వేగానికి లోనయ్యారు. పెద్ద ఆఫీసర్ల సపోర్ట్‌తో పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తెస్తామని వాళ్లు మొక్కుకున్నారు. మొత్తానికి పోలీస్ స్టేషన్ అంటే కేవలం డ్యూటీలే కాదు.. ఆఫీసర్లు, సిబ్బంది మధ్య ఉండే సున్నితమైన బంధాలు ఎట్లుంటాయో ఈ వీడ్కోలు ముచ్చటగా చూపించింది.

# పటేల్ నగర్ల మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ పర్యటన..

### అధికారులను పిలిపించి నాలా, డ్రైనేజీ లొల్లి ఖతం చేయాలన్నారు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 23:** అంబర్‌పేట్ డివిజన్ పరిధిలోని న్యూ పటేల్ నగర్, పటేల్ నగర్, ప్రేమ్ నగర్ బస్తీలలో మాజీ కార్పొరేటర్ ఇ. విజయ్ కుమార్ గౌడ్ స్థానిక జనాలతో కలిసి మంగళవారం కలియతిరిగిండు బస్తీలలో ఇండ్లకెళ్లి జనం పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నడు. బస్తీలలో తిరిగినప్పుడు జనాలు డ్రైనేజీ పొంగిపొర్లుతుందని, మురికి నీళ్లు వస్తున్నాయని, మ్యాన్‌హోల్స్ ఓపెన్ చేసి ఆగమాగం అవుతుందని కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. దీనితో ఆయన వెంటనే జలమండలి అధికారులను స్పాట్‌కు పిలిపించారు. సమస్యలను కండ్లకు కట్టినట్లు చూపించి, జనం తిప్పలు పడకుండా వెంటనే ఈ డ్రైనేజీ, మంచినీటి లొల్లిని సత్వరమే పరిష్కరించాలని ఆర్డర్ వేశారు. పటేల్ నగర్ చౌరస్తాలోని సీపీఎల్ ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న నాలా నుంచి గత కొన్ని రోజులుగా నీళ్లు రోడ్డుపైకి వచ్చి చేరుతున్నాయి. దీంతో నడువరాక జనం మస్తు ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యను కూడా అధికారులకు చూపించిన విజయ్ కుమార్ గౌడ్.. దీనికి తాత్కాలికంగా కాకుండా, మున్ముందు తిప్పలు రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గట్టిగా చెప్పారు. ఈ పర్యటనలో జలమండలి డీజీఎం కృష్ణ, ఏఈ ప్రదీప్ కుమార్, లైన్‌మెన్ రాజేష్‌లతో పాటు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్లు ధరమ్, రంగు ఉదయ్ గౌడ్, ఎంకే రాజు ఉన్నారు.



# హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2, ఫేజ్ 1 స్వాధీనంపై రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్ సక్సెస్: కన్సల్టెంట్‌గా ఎస్బీఐ క్యాప్స్ ఎంపిక!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** హైదరాబాద్ మెట్రో రైలును సర్కార్ స్వాధీనం చేసుకోవడం, అట్లాగే మెట్రో ఫేజ్ 2 విస్తరణ పనుల పంచాయితీ వచ్చింది. ఈ విషయాలపై ఉన్న అడ్డంకులను తొలగించేందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో వరుసగా రెండు రోజుల సంధి మంత్రులతో గట్టిగ ముచ్చటించారు. రైల్వే శాఖ అశ్వినీ వైష్ణవ్, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌లతో సీఎం రేవంత్ రెడ్డి జరిపిన చర్చలు ఫలప్రద మయ్యాయి. మెట్రో ఫేజ్ 1 వాల్యూయేషన్ , దాన్ని స్వాధీనం చేసుకున్న పైసలు ఎక్కడికెళ్లి తేవాలె, ఏ బ్యాంకును ఎంచుకోవాలె? అట్లనే మెట్రో ఫేజ్ 2 విస్తరణ ఖర్చులు, దానికి కావాల్సిన అప్పుల ముచ్చటను మొత్తం పైసల వారీగా లెక్క తేల్చేందుకు ఒక మంచి కన్సల్టెంట్‌ను పెట్టాలని కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి ఒక మాట మీదకొచ్చారు. దీని కోసం ఎస్బీఐ క్యాప్స్ సంస్థను కన్సల్టెంట్‌గా ఓకే చేశారు. ఈ సంస్థనే మెట్రో కథేందో మొత్తం లోతుగా స్టడీ చేసి ఒక రిపోర్ట్ ఇస్తది. ఆ రిపోర్ట్ వచ్చినాకనే అసలు పని మొదలైతది. ఈ కన్సల్టెంట్ స్టడీ చేసేటప్పుడు కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య లొల్లి లేకుండా, పని గబగబా సాగడానికి ఇద్దరు పెద్ద ఆఫీసర్లను ప్రతినిధులుగా పెట్టారు. ఈ ఇద్దరు అధికారులు కలిసి సమన్వయం చేసుకుంటూ మెట్రో ప్రాజెక్టు పనులు స్పీడ్‌గా నడిచేటట్టు చూస్తారని ఢిల్లీ మీటింగ్‌లో డిసైడ్ చేశారు. మొత్తానికి రేవంత్ రెడ్డి ఢిల్లీ టూర్‌తో హైదరాబాద్ మెట్రో నెక్ట్స్ లెవెల్ విస్తరణకు లైన్ క్లియర్ అయింది



# బర్కత్‌పురలో శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 'బలిదాన్ దివస్'

### నివాళులర్పించిన బీజేపీ లీడర్లు

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 23:** బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రెసిడెంట్ లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో బర్కత్‌పురలోని పార్టీ ఆఫీస్ ల డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 'బలిదాన్ దివస్' ప్రోగ్రాం ఘనంగా జరిగింది. ఈ ముచ్చటకు చీఫ్ గెస్ట్‌గా రాష్ట్ర బీజేపీ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎన్. గౌతమ్ రావు వచ్చిండ్రు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ సేవలను యాది చేసుకుంటూ గౌతమ్ రావు మాట్లాడిండు.. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిన్న వయసులోనే కలకత్తా యూనివర్సిటీకి వైస్ ఛాన్సలర్‌గా చేసిండ్రని, ఆ తర్వాత కేంద్ర మంత్రిగా కూడా పని చేశారని చెప్పారు. అయితే స్వాతంత్రం వచ్చినాక జవహర్‌లాల్ నెహ్రూ తెచ్చిన కొన్ని పద్ధతులు నచ్చక మంత్రి పదవికి రిజైన్ చేశారు."ఒకే దేశంలో రెండు జెండాలు, ఇద్దరు ప్రైమ్ మినిస్టర్లు ఏంది కథ? ఇది కుదరదు!" అని కాశ్మీర్‌కు 370 ఆర్టికల్ పెట్టడాన్ని ముఖర్జీ గారు గట్టిగ అడ్డుకున్నారని చెప్పారు. ఈ ప్రోగ్రాంల ముఖర్జీ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా దండాలు పెట్టారు. ఈ ముచ్చటలో మాజీ మంత్రి సి. కృష్ణ యాదవ్, రాష్ట్ర సెక్రటరీలు ఓ. శ్రీనివాస్ రెడ్డి, బద్దం మహిపాల్ రెడ్డి. ఏడెల్లి అజయ్ కుమార్, గడ్డం వెంకటస్వామి, డి. ప్రేమ్ కుమార్, కన్నె రమేష్ యాదవ్, ఎం.శ్యామ్ రాజ్, ఎక్కాల కన్నా, సూర్య ప్రకాష్ సింగ్, కన్నె ఉమారాణి, వై. అమృత, వనం రమేష్, వినోద్ యాదవ్, నాగభూషణం చారి, బల్వీర్, ప్రశాంత్ జ్యోషి, లక్ష్మణ్, నవీన్ రెడ్డి, వెంకట్ స్వామి గౌడ్ లాంటి మస్తు మంది బీజేపీ కార్యకర్తలు, లీడర్లు వచ్చి ముఖర్జీ కి నివాళులర్పించారు.



# ముఖర్జీ గారే మనకు స్ఫూర్తి : ఏడెల్లి అజయ్ కుమార్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 23:** బాగ్ అంబర్‌పేట్ డివిజన్ భరత్ నగర్‌లోని పోలింగ్ బూత్ నంబర్ 41లో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 'బలిదాన్ దివస్' కార్యక్రమం జరిగింది. బూత్ ప్రెసిడెంట్ ఏడెల్లి రామ్, జనరల్ సెక్రటరీ ఏడెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ ఏడెల్లి అజయ్ కుమార్ చీఫ్ గెస్ట్‌గా వచ్చి ముఖర్జీ సేవలను యాది జేసిండు. ఈ ముచ్చటలో బీజేపీ లీడర్లు ఈ ఎస్ ధనంజయ, ఇమిడి రఘునందన్, ఏడెల్లి బాలు, మస్కా మహేష్ కుమార్, వంగూరి సుధాకర్, పరమేష్, విజయ్ కుమార్ పాల్గొని ముఖర్జీ కి దండాలు పెట్టి నివాళులర్పించారు.



# ఒక్క రోజే రూ. 6 లక్షల కోట్లు ఆవిరి.. స్టాక్ మార్కెట్ ఘోర పతనం..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** ట్రేడింగ్‌లో దలాల్ స్ట్రీట్ ఇన్వెస్టర్లకు గట్టి షాకే తగిలింది. ఇయ్యాల ఉదయం నుంచే మొదలైన అమ్మకాల సునామీతో సెన్సెక్స్ ఏకంగా 893 పాయింట్లు నష్టపోయి 76,200 మార్కు వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 279 పాయింట్లు కోల్పోయి 23,824 వద్ద స్థిరపడింది. కేవలం ఒక్క రోజులోనే ఇన్వెస్టర్ల సంపద రూ. 6 లక్షల కోట్లు ఆవిరైపోవడంతో మార్కెట్లో ఒక్కసారిగా ఆందోళన మొదలైంది. రికార్డు గరిష్టాల వద్ద లాభాలను స్వీకరించడం (ప్రాఫిట్ బుకింగ్) ఒక కారణమైతే, దేశీయంగా బలహీనపడిన ఆర్థిక గణాంకాలు, వర్షాభావ పరిస్థితులు మార్కెట్‌ను మరింత కిందకు లాగాయి. దేశంలో ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు చాలా బలహీనంగా ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా దాదాపు 450 జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల వ్యవసాయ రంగం దెబ్బతింటుందనే భయాలు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం తగ్గితే, అది నేరుగా కన్స్యూమర్ డిమాండ్‌పై ప్రభావం చూపిస్తుంది. ఫలితంగా ఎకానమీ నెమ్మదించే అవకాశం ఉందన్న ఆందోళనతో మదుపరులు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకునేందుకే మొగ్గు చూపారు.



# సీఎం రేవంత్ రెడ్డి తుగ్లక్ నిర్ణయం.. కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 23:** శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. లంకె బిందెల కోసం తిరుగుతా ఉన్నడు. మెట్రో దగ్గర 280 ఎకరాల విలువైన భూములున్నాయి. సుమారు రూ.30 వేల కోట్ల విలువ చేసే భూములు. ఆయన అన్నదమ్ములకో, బావమరిదులతో, అల్లుడికో



కట్టబెట్టేందుకే ఆ 280 ఎకరాల విలువైన భూములపై కన్నేసిండు కాబట్టే ఇవాళ ఆ మెట్రోను స్వాధీనం చేసుకుని.. 14 వేల కోట్ల భారం ప్రజల మీద రుద్ది ఆ భూములను అమ్ముకొని తనకు కావాల్సిన వాళ్లకు కట్టబెట్టే ప్రయత్నంలో రేవంత్ రెడ్డి ఉన్నడని మండిపడ్డారు. చూడండి రాబోయే రోజుల్లో ఎవరికి అమ్ముతాడు.. ఎవరు కొంటారు. ఎట్లా అమ్ముతాడో చూస్తారన్నారు కేటీఆర్.

# కేంద్ర మంత్రి జార్జ్ కురియన్ రాజీనామా- ఆమోదించిన రాష్ట్రపతి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** రాజ్యసభ సభ్యుడిగా పదవీకాలం ముగియడంతో కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి




జార్జ్ కురియన్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. వెంటనే రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఆయన రాజీనామాను ఆమోదించారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖతో పాటు మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ శాఖల సహాయ మంత్రిగా జార్జ్ కురియన్ అదనపు బాధ్యతలు నిర్వర్తించారు.

జార్జ్ కురియన్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు. రాజ్యసభ సభ్యుడిగా జార్జ్ కురియన్ పదవీకాలం ఈనెల 21తో ముగిసింది. దీంతో మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈసారి ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలకు ఆయనకు మళ్లీ అవకాశం ఇవ్వకుండా అధిష్ఠానం ఇతర నాయకులను ఎంపిక చేసింది. పార్టీ తరఫున తరుణ్ చుగ్, రజనీశ్ అగర్వాల్?ను అభ్యర్థులుగా ప్రకటించింది. దీంతో జార్జ్ కురియన్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగడం ఖాయమైంది. కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయడానికి ముందు జార్జ్ కురియన్, ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. అనంతరం తన రాజీనామా పత్రాన్ని సమర్పించారు.

# "మాది సింధు నాగరికత"..నీటి కోసం పాకిస్తాన్ కొత్త వాదన..

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి పాల్పడిన తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇన్నాళ్లు సింధూ, దాని ఉపనదుల నీటిని వాడు కుంటూ వస్తున్న పాకిస్తాన్‌కు "సింధూ నది జలాల ఒప్పందం"ను నిలిపేయడం ద్వారా భారత్ షాక్ ఇచ్చింది. అయితే, ఇప్పుడు నీటి కోసం పాకిస్తాన్ కొత్త పథకాన్ని వేస్తోంది. తన ప్రాచీన చరిత్రను బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. ఇన్నాళ్లు ఇస్లామిక్ చరిత్రను తమ జాతీయ గుర్తింపుగా మార్చుకున్న పాకిస్తాన్, ఇప్పుడు "సింధు లోయ నాగరికత"ను ముందుకు తీసుకువస్తోంది. మొహెంజోదారో, హరప్పా, తక్షశిల, గాంధార వంటి




ప్రాచీన వారసత్వ కేంద్రాలను ప్రచారం చేస్తోంది. క్రీ.శ. 712లో ముహమ్మద్ బిన్ ఖాసిం జరిపిన సింధ్ విజయంతోనే తమ చరిత్ర మొదలైందని ఏళ్ల తరబడి విద్యార్థులకు బోధించిన పాకిస్థాన్, ఇప్పుడు సింధు లోయ నాగరికతను ముందుకు తెస్తోంది.

# మనవడే యముడయ్యాడు.. బైక్ కొనేందుకు నగలు ఇవ్వలేదని.. ఫ్రెండ్‌తో కలిసి..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 23:** మెదక్ జిల్లా రామాయంపేటలో ఈ నెల 18వ తేదీన జరిగిన వృద్ధురాలి అనుమానాస్పద మృతి కేసును ఎట్టకేలకు ఛేధించారు పోలీసులు. డబ్బు కోసం మనవడే ఆమెను హతమార్చినట్టు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 18న సాయమ్మ అనే 65 ఏళ్ల వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. గుండెపోటుతోనే ఆమె చనిపోయిందని మనవడు విశాల్ నాటకమాడాడు.



కానీ కొడుకు శ్యామ్‌కు తల్లి మృతిపై అనుమానం రావడంతో పోలీసులను ఆశ్రయించాడు. ఇక కొడుకు ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు తమదైన శైలిలో విచారణ జరపడంతో అసలు ఘోరం వెలుగుచూసింది.పోలీసుల విచారణలో నిందితుడు మనవడు విశాల్ క్రూరత్వం బయటపడింది. కొత్త బైక్ కొనాలనుకున్న విశాల్ అందుకోసం అమ్మమ్మ ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలపై కన్నేశాడు. నగలు ఇవ్వాలని అమ్మమ్మను అడగగా ఆమె నిరాకరించింది. దీంతో ఎలాగైనా ఆమె ఒంటిపై నగలను కాజేయాలనుకున్న విశాల్ మెదడులో కంత్రి ఐడియా మెదిలింది. బయట షాప్‌కు వెళ్లి కొన్ని నిద్రమాత్రలు తీసుకొచ్చాడు. వాటిని తన అమ్మమ్మతాగే కల్లులో కలిపి ఆమెకు ఇచ్చాడు.ఆమె స్పృహ కోల్పోయిన తర్వాత..తన స్నేహితుడు ప్రశాంత్‌తో కలిసి ఊపిరాడకుండా చేసి దారుణంగా హతమార్చాడు. ఆ తర్వాత ఏమీ తెలియనట్టు గుండెపోటుతో చనిపోయిందని అందరినీ నమ్మించాడు. కానీ విశాల్ తండ్రికి మాత్రం ఏదో అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొడుకు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల గుట్టు రట్టు చేశారు.

# పేరు పెట్టండి.. రూ.లక్ష గెలవండి

## - తెలంగాణ సర్కార్ బంపర్ ఆఫర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 23:** హైదరాబాద్ నగరంలో ప్రతిపాదిత భారీ గృహ నిర్మాణ పథకానికి ఆకర్షణీయమైన పేరును సూచించాలని తెలంగాణ ప్రభుత్వం ప్రజలను కోరుతోంది. ఈ పథకానికి అత్యుత్తమ పేరును సూచించిన విజేతకు తెలంగాణ గృహనిర్మాణ సంస్థ (టీజీహెచ్‌బీ) రూ.లక్ష నగదు బహుమతిని ప్రకటించింది ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలోని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్) ప్రాంతంలో లక్ష ఇళ్లను నిర్మించాలన్నది ఈ పథకం ప్రధాన లక్ష్యం. ఈ భారీ ప్రాజెక్టుకు సముచితమైన పేరును నిర్ణయించే ప్రక్రియలో ప్రజలను భాగస్వామ్యులను చేయాలని భావిస్తున్నట్లు




హౌసింగ్ బోర్డ్ వైస్-ఛైర్మన్ గౌతమ్ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు తమ సూచనలను సంబంధిత అధికారిక ఇన్‌స్టాగ్రామ్ పేజీ ద్వారా సమర్పించవచ్చు. పేర్లను పంపేందుకు 2026 జూన్ 28వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు.

# అసెంబ్లీలో స్టాలిన్ మ్యానరిజమ్‌ను అనుకరించిన సీఎం విజయ్.. సభ నుంచి డీఎంకే వాకౌట్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** తమిళనాడు శాసనసభ మంగళవారం నాటి సమావేశాల్లో తీవ్ర వాదోపవాదాలు, నాటకీయ పరిణామాల మధ్య అట్టుడికింది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి విజయ్ , ప్రతిపక్ష డీఎంకే మధ్య తీవ్ర స్థాయిలో మాటల యుద్ధం నడిచింది. చివరికి సీఎం ప్రసంగానికి నిరసనగా డీఎంకే సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఆ తర్వాత సీఎం తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ స్టాలిన్ మ్యానరిజం ను అనుకరించారు. దాంతో అధికార పార్టీ సభ్యుల చప్పట్లతో సభ హోరెత్తింది.ముందుగా శాసనసభలో ముఖ్యమంత్రి విజయ్ మాట్లాడుతూ.. డీఎంకే అక్రమంగా నిధులు సేకరిస్తోందని ఆరోపించడంతోపాటు, అవినీతికి పాల్పడిన వారిని తమ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని స్పష్టంచేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి ప్రతిపక్షాలు చేస్తున్న ఆందోళనల్లో వాస్తవం లేదని, అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆయన విమర్శించారు. విజయ్ ప్రసంగానికి డీఎంకే సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. స్పీకర్



జోక్యం చేసుకుని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పటికీ డీఎంకే సభ్యులు నినాదాలు చేస్తూ సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.



# మళ్లీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే: మంత్రి జూపల్లి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 23:** రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరిని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంట్, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ లాంటి హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. రాష్ట్రంలో ఇంకా చేసే కార్యక్రమాలు చాలా ఉన్నాయని వ్యాఖ్యానించారు. రైతులు, మహిళల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని, ఇంకా చేయాల్సినవి ఉన్నాయని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని అందులో ఏవి ఇవ్వలేదో చెప్పాలన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ డబుల్ బెడ్రూం ఇళ్లను ఎందుకు కట్టించలేకపోయిందని ప్రశ్నించారు. సన్న బియ్య మ్యానిఫెస్టోలే లేకపోయినా ఇస్తున్నామని అన్నారు. ప్రజలు బీఆర్ఎస్ ను నమ్మే పరిస్థితిలో లేరని, కాంగ్రెస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని చెప్పారు.

# మళ్ళీ ప్రారంభమైన టెలిగ్రామ్ సేవలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** పేపర్ లీకేజీ కేసు వివాదం నేపథ్యంలో దేశంలో వారం రోజుల పాటు నిలిచిపోయిన ప్రముఖ మెసేజింగ్ యాప్ 'టెలిగ్రామ్' సేవలు మళ్లీ ప్రారంభమయ్యాయి. జూన్ 16వ తేదీ నుండి జూన్ 22వ తేదీ వరకు భారత్‌లో టెలిగ్రామ్‌పై విధించిన బ్యాన్ గడువు ముగియడంతో, యాప్ సేవలు తిరిగి యథాతథంగా పని చేస్తున్నాయి.నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ దర్యాప్తులో భాగంగా కేంద్ర ప్రభుత్వం భారత్‌లో టెలిగ్రామ్ యాప్‌ను వారం రోజుల పాటు నిషేధించిన సంగతి తెలిసిందే. సోమవారం రాత్రితో ఈ నిషేధ గడువు ముగిసింది. దీంతో జూన్ 23 తెల్లవారుజాము నుంచి నుండి దేశవ్యాప్తంగా




టెలిగ్రామ్ సేవలు మళ్లీ అందుబాటులోకి వచ్చాయి. యాప్ ఇప్పుడు ఎలాంటి అంతరాయం లేకుండా సాధారణంగా పనిచేస్తోందని, మెసేజ్‌లు పంపడం, అందుకోవడం వీలవుతోందని పలువురు వినియోగదారులు సోషల్ మీడియా ద్వారా వెల్లడిస్తున్నారు.



# 'ప్రపంచాన్నే అధిగమిస్తాం'.. కిమ్ అణు ప్రకటనతో కలకలం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** అణ్వాయుధాల విషయంలో ఉత్తర కొరియా మరోసారి దూకుడు ప్రదర్శించింది. దేశ అణ్వస్త్ర సామర్థ్యాన్ని మరింతగా పెంచి "ప్రపంచాన్నే అధిగమించే స్థాయికి తీసుకెళ్లాలి" అని ఆ దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ పిలుపునిచ్చారు. కొరియా వర్కర్స్ పార్టీ కీలక సమావేశంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు యావత్ ప్రపంచాన్ని కలవరానికి గురిచేస్తున్నాయి.మూడు రోజుల పాటు జరిగిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దేశ రక్షణ, ఆర్థిక విధానాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అణ్వస్త్రాలే దేశ సైనిక సార్వభౌమత్వానికి కేంద్రబిందువని కిమ్ స్పష్టం చేశారు. మారుతున్న అంతర్జాతీయ పరిస్థితుల్లో అణ్వస్త్ర దేశంగా తన స్థానాన్ని మరింత బలపరచుకోవడమే సరైన మార్గమని సమావేశం తీర్మానించింది. అణు సాంకేతికత ఆధారంగా మరిన్ని రక్షణ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలని కిమ్ ఆదేశించారు.దక్షిణ కొరియాను తమ "ప్రధాన శత్రుదేశం"గా ఉత్తర కొరియా మరోసారి అభివర్ణించింది. అమెరికా-దక్షిణ కొరియా సైనిక సహకారాన్ని తీవ్రంగా విమర్శించింది. ఇటీవల జరిగిన న్యూక్లియర్ కన్సల్టేటివ్ గ్రూప్ (ఎన్‌సీజీ) సమావేశం తమపై అణు యుద్ధ ప్రణాళికలకే వేదికగా మారిందని ఆరోపించింది. దక్షిణ సరిహద్దు భద్రతను మరింత బలోపేతం చేయాలని, కొత్త నౌకాదళ స్థావరాలు నిర్మించాలని కిమ్ సూచించారు.

# ప్రపంచ సవాళ్ల మధ్య బ్రిక్స్ బలోపేతం కావడం సంతోషకరం

## - అజిత్ ధోబాల్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** ప్రపంచవ్యాప్తంగా బ్రిక్స్ కూటమి ప్రభావం పెరుగుతుండడం పట్ల భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ సంతోషం వ్యక్తం చేశారు. బ్రిక్స్ అనేది ఒక 'అత్యంత ప్రత్యేకమైన కూటమి' అని ఆయన అభివర్ణించారు. ఇందులోని సభ్య, భాగస్వామ్య దేశాల ఆర్థిక వ్యవస్థలకు ఈ ప్రపంచంలో చాలా ప్రత్యేకమైన పాత్ర ఉందని పేర్కొన్నారు. దిల్లీలో జరిగిన 16వ బ్రిక్స్ జాతీయ భద్రతా సలహాదారుల (ఎన్ఎస్ఏ) సమావేశంలో మంగళవారం అజిత్? ధోబాల్ మాట్లాడారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక అనిశ్చితులు నెలకొన్న నేపథ్యంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యత ఉందని ఆయన అన్నారు."మనం ఒక అత్యంత క్లిష్టసమయంలో సమావేశం అయ్యాము. ప్రపంచం ప్రస్తుతం సైనిక ఘర్షణలు, సంక్లిష్టమైన భద్రతా సమస్యలతో సతమతమవుతోంది. భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు, ఆర్థికపరమైన ఒత్తిళ్లు, విఘాతం కలిగించే సాంకేతిక పరిజ్ఞానాల (డిస్రప్టివ్




టెక్నాలజీ) వంటి సవాళ్లను ఎదుర్కొంటోంది. కేవలం ముప్పులు పెరగడమే కాదు, ఈ ఘర్షణలను, సమస్యలను పరిష్కరించడానికి తేదా తగ్గించడానికి ప్రస్తుతం ఉన్న అంతర్జాతీయ యంత్రాంగాలు, సంస్థలు సరిపోవడం లేదు.

# ఫ్రాన్స్‌లో ఠారెత్తిస్తున్న ఎండలు.. 18 మంది మృతి

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** యూరప్ దేశాలను ఎండలు ఠారెత్తిస్తున్నాయి. భానుడు భగభగ మండిపోతున్నాడు. ఉదయం నుంచే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఇంకోవైపు ఎడారి నుంచి వచ్చే వేడిగాలులు తోడవ్వడంతో ప్రజలు భయకంపితులవుతున్నారు. ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు భారీగా పెరిగిపోయాయి. దీంతో బయటకు రావాలంటేనే గజగజ వణికిపోతున్నారు. దాదాపు 40 డిగ్రీల కంటే ఎక్కువగా




ఉష్ణోగ్రత నమోదు అవ్వడంతో వడగాల్పులకు ప్రజలు అల్లాడిపోతున్నారు.తీవ్ర వేడిగాలులు, ఉక్కపోతతో చిన్నారులు, వృద్ధులు బెంబేలెత్తిపోతున్నారు. యూకే, ఫ్రాన్స్, ఇటలీ, స్పెయిన్, స్విట్జర్లాండ్, జర్మనీలో రెడ్ అలర్ట్‌లు కొనసాగుతున్నాయి. ఫ్రాన్స్‌లో తీవ్ర వేడిగాలుల కారణంగా దాదాపు 18 మంది చనిపోయినట్లుగా అధికారులు తెలిపారు. మృతుల్లో చిన్నారులు ఉన్నట్లు చెప్పారు.ఫ్రాన్స్‌లో అనేక ప్రాంతాల్లో అత్యంత తీవ్రమైన వేడిగాలులు కొనసాగుతున్నాయి. దీంతో వందలాది పాఠశాలలు మూసేశారు. చాలా చోట్ల 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవ్వడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. సహారా ఎడారి నుంచి ఉత్తరం వైపు వేడిగాలులు రావడంతో ఫ్రాన్స్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తోంది.

# సమంత ప్రెగ్నెన్సీని కన్ఫర్మ్ చేసిన మెగాస్టార్ చిరంజీవి!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 23:** నటి సమంత ప్రెగ్నెన్సీతో ఉందని గత కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. మా ఇంటి బంగారం ప్రమోషన్స్ సమయంలో సమంత బేబీ బంప్‌తో కనిపించడమే ఇందుకు కారణం. కాగా.. దీనిపై ఇప్పటి వరకు అటు సమంత గానీ, ఇటు ఆమె భర్త రాజ్ గానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే.. మెగాస్టార్ చిరంజీవి మాత్రం సమంత తల్లికాబోతుందనే విషయాన్ని ఇన్ డైరెక్ట్‌గా కన్ఫర్మ్ చేసేశారు.సమంత నటించిన మా ఇంటి బంగారం జూన్ 19న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ మూవీ మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి చిత్రబృందాన్ని తన ఇంటికి ఆహ్వానించి అభినందించారు.సమంత దంపతులకు నూతన వస్త్రాలతో పాటు బహుమతులు అందించారు. కాసేపు సామ్ దంపతులతో ముచ్చటించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ చిరంజీవి.. సమంత తల్లికాబోతున్న విషయాన్ని ఇన్ డైరెక్ట్‌గా చెప్పేశారు. జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆహ్వానిస్తున్న సమంత అండ్ రాజ్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు అని అన్నారు.






# షాకింగ్ ట్విస్ట్ ఇచ్చిన త్రిష..

## ప్రేమ బంధానికి బ్రేక్ పడినట్లేనా!




**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 23:** తమిళ స్టార్ హీరో విజయ్, స్టార్ హీరోయిన్ త్రిష గత కొద్దికాలంగా గాఢమైన ప్రేమలో ఉన్నారంటూ చిత్ర పరిశ్రమలో విపరీతంగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. అంతేకాకుండా విజయ్ తన భార్య సంగీతకు విడాకులు ఇవ్వడానికి సిద్ధపడటం, కోర్టులో దరఖాస్తు చేసుకోవడం తీవ్ర చర్చకు దారితీసింది. ఆ తర్వాత విజయ్ రాజకీయాల్లోకి రావడం, ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించడం చకచకా జరిగిపోయాయి. ఆయన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా త్రిష హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దీంతో వీరిద్దరి పెళ్లి త్వరలోనే ఉంటుందని అందరూ గట్టిగా భావించారు. ఈనేపథ్యంలో.. తాజాగా త్రిష ఎవరూ ఊహించని విధంగా ఒక సంచలన ట్విస్ట్ ఇచ్చారు.విజయ్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఆయనకు ఎలాంటి శుభాకాంక్షలు తెలపలేదు. ప్రతి ఏడాది విజయ్ పుట్టినరోజున త్రిష సోషల్ మీడియాలో చాలా ప్రత్యేకంగా విషెస్ చెబుతూ ఫోటోలు పోస్ట్ చేస్తుంటారు. కానీ ఈసారి కనీసం ఒక్క పోస్ట్ కూడా పెట్టకపోవడం గమనార్హం. అంతటితో ఆగకుండా, ఆమె సోషల్ మీడియా ఖాతాలో విజయ్‌ను అన్‌ఫాలో కూడా చేసేశారు. ఈ హఠాత్ పరిణామంతో విజయ్, త్రిషల మధ్య ఏదో పెద్ద గొడవే జరిగిందనే అనుమానాలు నెటిజన్లలో, అభిమానుల్లో మొదలయ్యాయి. త్రిష అన్‌ఫాలో చేసిన విషయాన్ని స్క్రీన్ షాట్లతో సహా నెటిజన్లు సోషల్ మీడియాలో తెగ షేర్ చేస్తున్నారు.



# అందాలతో చితక్కొట్టేస్తున్న.. అమైరా దస్తూర్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 23:'** మనసుకు నచ్చింది' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన అందాల అమైరా దస్తూర్.. ఆశించిన ఫలితం రాబట్టలేకపోయింది. తమిళ, హిందీ భాషల్లో సినిమాలు ఈ భామ అవకాశాల వేటలో ఉన్న ఈ ముద్దుగుమ్మ అందాలతో చితక్కొట్టేస్తుంది..



# బ్లాక్ అవుట్‌ఫిట్‌లో స్టన్నింగ్ లుక్స్‌తో... రకుల్ ప్రీత్ సింగ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 23:** హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ లేటెస్టుగా షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇందులో బ్లాక్ డ్రెస్‌లో రకుల్ సూపర్ సెక్సీగా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.



# లేటెస్ట్ ఫొటోస్‌తో గిచ్చి గిచ్చి చంపుతోన్న.. 'జాన్వీ '

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 23:** పెద్ది సినిమా తర్వాత గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేసుకుంది సొగసుల సుకుమారి జాన్వీ కపూర్. అందుకు సంబంధించి కొన్ని ఫోటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది జాన్వీ పాప. ఓ సారి ఆ ఫొటోస్‌కు సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

# ఏనుగు పేడతో స్పెషల్ కాఫీ...కప్పు రూ. 4,700లే నంట..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:**

కాఫీ ప్రేమికులకు విలాసవంతమైన అనుభూతినిచ్చే ప్రపంచంలోనే అత్యంత అరుదైన కాఫీ 'బ్లాక్ ఐవరీ కాఫీ' . దీని ధర వింటే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే..


ఒక కప్పు కాఫీ ధర సుమారు $50 (రూ. 4,700) కాగా, కిలో ధర దాదాపు $2,000 (రూ. 1,89,267) వరకు ఉంటుంది. అయితే, దీని తయారీ విధానం చాలా విచిత్రంగా ఉంటుంది: థాయ్‌లాండ్‌లోని సురిన్ ప్రావిన్స్‌లో ఈ కాఫీని తయారు చేస్తారు.

నాణ్యమైన కాఫీ గింజలను బియ్యం, అరటిపండ్లు, ఇతర పండ్లతో కలిపి ఏనుగులకు ఆహారంగా ఇస్తారు. ఏనుగుల జీర్ణవ్యవస్థలో 15 నుంచి 17 గంటల పాటు జరిగే సహజసిద్ధమైన ఫెర్మెంటేషన్ వల్ల కాఫీ గింజల్లోని చేదు పూర్తిగా తగ్గిపోతుంది.

ఆ తర్వాత ఏనుగు విసర్జన (పేడ) నుండి సేకరించిన కాఫీ గింజలను శుభ్రపరిచి, ప్రాసెస్ చేస్తారు. దీనివల్ల ఈ కాఫీకి ప్రత్యేకమైన చాక్లెట్ నోట్స్, నట్టి ఫ్లేవర్, మరియు మట్టి వాసనతో కూడిన అద్భుతమైన రుచి వస్తుంది.రక్షిత ఏనుగుల ద్వారా, వాటి ఆరోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా ఈ కాఫీని ఉత్పత్తి చేస్తారు.




వినడానికి కాస్త వింతగా ఉన్నా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ధనవంతులు, కాఫీ ప్రియులు దీనిని ఒక లగ్జరీ డ్రింక్‌గా భావిస్తున్నారు.



# మత్తెక్కించే అందాలతో.. మాయ చేస్తూ దీక్షా సింగ్

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 23:** లేలేత అందాలతో కుర్రకారు గుండెల్లో సెగలు పుట్టిస్తోంది దీక్షా సింగ్. తొలుత మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఈ బ్యూటీ తన అందచందాలతో అట్రాక్ట్ చేస్తుంది. సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్‌గా ఉంటున్న ఈ భామ తన ఫోటో షూట్ పిక్స్ ఎప్పటికప్పుడు షేర్ చేస్తుంది.



# ఇంజెక్షన్‌తోనే పిల్లలు పుడతారట..

## హైదరాబాద్‌లో నకిలీ డాక్టర్ గుట్టురట్టు..!


**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** సంతానం కోసం దంపతుల అమాయకత్వాన్ని, భావోద్వేగాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్న ఒక నకిలీ వైద్యుడి వ్యవహారం హైదరాబాద్‌లో కలకలం రేపింది. ప్రత్యేక ఇంజక్షన్ల ద్వారా సంతానం కలిగిస్తానంటూ బురిడీ కొట్టించిన కేటుగాడిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేశారు.కుత్బుల్లాపూర్‌కు చెందిన పెంటయ్య అనే వ్యక్తి, ఎలాంటి వైద్య అర్హతలు లేకపోయినా తనను తాను ఎంబీబీఎస్ డాక్టర్‌గా పరిచయం చేసుకునేవాడు. సంతాన లేమితో బాధపడే దంపతులకు గ్యారెంటీగా పిల్లలు పుట్టేలా ఇంజక్షన్లు ఇస్తానని నమ్మించి భారీగా డబ్బులు వసూలు చేసేవాడు.పెంటయ్య అక్రమ వైద్యంపై సమాచారం అందుకున్న కుత్బుల్లాపూర్ (స్పెషల్ ఆపరేషన్స్ టీమ్) పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది.సంతానం కోసం తపించే దంపతుల బలహీనతలను ఆసరాగా చేసుకుని బాబాలు, నకిలీ వైద్యులు చేసే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. శాస్త్రీయ ఆధారాలు లేని ఇలాంటి నకిలీ చికిత్సల వల్ల ప్రాణాలకే ప్రమాదం జరిగే అవకాశం ఉంది.ప్రజలు వైద్యం చేయించుకునే ముందు సదరు డాక్టర్ అర్హతలు, ఆసుపత్రి అనుమతులను సరిచూసుకోవాలని.. ఎక్కడైనా అనుమానాస్పద వైద్యం కనిపిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

# మైనర్ మేనల్లుడితో బలవంతంగా ఎఫేర్..

## రెండేళ్లుగా తతంగం.. ఫోక్సో కింద కేసు..!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 23:** కుటుంబ బంధాల విలువలను మసకబార్చే ఒక విచిత్రమైన మరియు దిగ్భ్రాంతికరమైన ఘటన ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ జిల్లాలో వెలుగులోకి వచ్చింది. 40 ఏళ్ల ఓ వివాహిత, తన 17 ఏళ్ల మైనర్ మేనల్లుడిని బెదిరింపులకు గురిచేసి, గత రెండున్నర సంవత్సరాలుగా శారీరకంగా వేధిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటోంది.తన మాట వినకపోతే తప్పుడు అత్యాచారం కేసు పెడతా భయననిపెడుతూ ఆ మహిళ బాలుడిని లొంగదీసుకుంది. అయితే ఇటీవల తనను పెళ్లి చేసుకోవాలని సదరు మహిళ ఒత్తిడి చేయడంతో, భయపడిన బాలుడు తన తల్లికి అసలు విషయం చెప్పాడు.

ఈ విషయంపై పోలీసులు, గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించగా.. భర్త ఆమెను క్షమించి వెనక్కి తీసుకోవడానికి సిద్ధపడ్డాడు. కానీ ఆ మహిళ మాత్రం తాను మేనల్లుడితోనే ఉంటానని భీష్మించుకు కూర్చుంది. అంతటితో ఆగకుండా, తాను ప్రస్తుతం రెండున్నర నెలల గర్భవతినని, ఆ గర్భానికి ఆ మైనర్ బాలుడే తండ్రి అని అందరి ముందు ప్రకటించి షాక్ ఇచ్చింది.బాలుడి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు, నిందితురాలైన మహిళపై అత్యంత కఠినమైన పోక్సో చట్టం మరియు ఇతర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. కోర్టు ఆమెకు జ్యుడీషియల్ కస్టడీ విధించగా, బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించి పోలీసులు తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.



ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396